


KBN College NCC Cadets paid a tribute to Chief of Defense Staff Bipin Rawat who died in a chopper crash near Ooty on Wednesday. Late General Bipin Rawat served as India's first CDS as well as the 27th Chief of Indian Army. He was an outstanding professional and was in the midst of steering one of the most radical transformations of the Indian military.



# సీడీఎస్ బిపిన్‌రావత్ సేవలు అపూర్వం

బిపిన్‌రావత్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్ సేవలు అపూర్వమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఆ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బిపిన్‌రావత్ సంతాప కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

బిపిన్‌రావత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణ రావు మాట్లాడుతూ దేశరక్షణ రంగంలో బిపిన్ రావత్ అద్భుతమైన సేవలందిచారని కొనియాడారు. శత్రు దేశాలకు వణుకు పుట్టించిన రావత్ ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు దేశరక్షణ రంగంలోకి వెళ్లాలని సూచించారు. ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్, 17 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆఫీసర్ సుబేదార్ విజయ్‌జరేకర్ వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Fri, 10 December 2021
https://epaper.sakshi.com/c/64866896

# బిపిన్ రావత్ సేవలు అపూర్వం



బిపిన్ రావత్‌కు నివాళులర్పిస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతదేశానికి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్ సేవలు అపూర్వమని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. ఆ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బిపిన్ రావత్ సంతాప కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు బిపిన్‌రావత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్ నిర్వహించగా 17వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆఫీసర్ సుబేదార్ విజయ్‌జరేకర్, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టీ విజయబాబు తదితరులు పాల్గొన్నారు. గంపలగూడెం: తమిళనాడులో చోటుచేసుకున్న హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బిపిఎస్ లక్ష్మణ్ సింగ్ రావత్, ఆయన సతీమణి మాధులిక మిగతా ఆర్మీ సిబ్బందికి పెనుగొలను గ్రామంలో సాయిబాబా సేవాసమితి నిర్వాహకులు నివాళులర్పించారు.

Fri, 10 December 2021
epaper.prajasakti.com/c/64872980

# దేశానికి బిపిన్ రావత్ కుటుంబ సేవలు అపూర్వం

● ఎన్‌సీసీ విద్యార్థుల నివాళి

వన్‌టౌన్, డిసెంబర్ 9 (ప్రభన్యూస్) : భారతదేశానికి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్‌రావత్ సేవలు అపూర్వమని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. ఆ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బిపిన్‌రావత్ సంతాప కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. డాక్టర్ నారాయణరావు బిపిన్‌రావత్ చిత్రపటానికి నివాళులర్పించి ప్రసంగించారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ దేశరక్షణా రంగంలో బిపిన్‌రావత్ అద్భుతమైన సేవలందిచారని కొనియాడారు. ఆయన కుటుంబ మంతా దేశ సేవలోనే అంకితమవ్వటం గర్వకారణమన్నారు. ఆయన సతీమణి కూడా దేశసేవలో తరిస్తూ ఆయన వెన్నంటే ఉంటూ ఆయనతో కలసే మృత్యుఒడికి చేరటం దురదృష్టకరమన్నారు. శత్రు దేశాలకు వణుకు పుట్టించిన రావత్ ధైర్యసాహసాలు నేటితరానికి ఆదర్శం కావాలన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు దేశరక్షణా రంగంలోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్ నిర్వహించగా 17 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆఫీసర్ సుబేదార్ విజయ్‌జరేకర్ వైస్‌ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టీ విజయబాబు తదితరులు పాల్గొన్నారు.



బిపిన్ రావత్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

Fri, 10 December 2021
https://epaper.prabhanews.com/c/64867809